
ఫ్రీజాబ్ ఎలర్ట్.కామ్ - డైలీ పి.డి.ఎఫ్
అన్ని పోటీ పరీక్షల కరెంట్ ఎఫైర్స్ లో ముందడుగు
INDIA
కరెంట్ ఎఫైర్స్
క్విజ్
జాబ్ ఎలర్ట్స్
Jammu - Kashmir
Uttarakhand
Haryana
Delhi
Rajasthan
Arunachal Pradesh
Sikkim
Assam
Nagaland
Meghalaya
Manipur
Tripura
Mizoram
West Bengal
Gujarat
Madhya Pradesh
Chhattisgarh
Daman and Diu
Dadra and Nagar Haveli
Goa
Karnataka
Andhra Pradesh
Tamil Nadu
Puducherry
Kerala
Lakshadweep
Andaman and Nicobar Islands
WWW.FREEJOBALERT.COM

# పుస్తకాలు

## ఫిబ్రవరి - 2019

### న్యాయం, చట్టం, మానవతా విలువలు

న్యాయం, చట్టం, మానవతా విలువలు అనే అంశంపై జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆర్.వెంకటరావు రాసిన పుస్తకాన్ని జస్టిస్ టి.బి.రాధాకృష్ణన్ విశాఖపట్నంలో ఆవిష్కరించారు.

### లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఆర్ట్ ఆఫ్ లివింగ్

దేశంలోని నాలుగు రాష్ట్రాలలో 40 నదులను పునరుజ్జీవింపజేసినందుకుగాను ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ - 2019 లో చోటు దక్కింది. కరువు ప్రాంతాల్లో చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాల కారణంగా 5000కు పైగా గ్రామాల్లోని 49.9 లక్షల ప్రజలకు నీటి వసతిని కలిగించింది. 2013 జనవరిలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ స్వచ్ఛంధ సంస్థ నాలుగు రాష్ట్రాల్లోని (కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఒడిషా) నదీ పరివాహక ప్రాంతాల్లో 40కి పైగా నదులు, వాగులను, 9 నదీ పరివాహక ప్రాంతాల్లోని 26 సరస్సులను పునరుజ్జీవింపచేసే కార్యక్రమం చేపట్టింది.

### మ్యాన్ బుకర్ ప్రైజ్‌కు మ్యాన్ గ్రూప్ వీడ్కోలు

ఆంగ్ల నవలారంగంలో బ్రిటన్ అందించే అత్యున్నత పురస్కారం మ్యాన్ బుకర్ ప్రైజ్‌కు మ్యాన్ గ్రూప్ వీడ్కోలు పలుకుతున్నట్లు ఆ సంస్థ వెల్లడించింది. బుకర్ ప్రైజ్ 18 సంవత్సరాలుగా స్పాన్సర్ కొనసాగుతున్న హెడ్జ్ సంస్థ మ్యాన్‌గ్రూప్.

## జనవరి - 2019

### 2018 హిందీ పదంగా నారీశక్తి

గత సంవత్సరం (2018) సంబంధించి హింది పదంగా "నారీశక్తి" నిలిచిందని ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ సంస్థ ప్రకటించింది. ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్‌లో ఈ ప్రకటన చేశారు.

### ది రిపబ్లిక్ ఎథిక్ పుస్తకం ఆవిష్కరణ

ది రిపబ్లిక్ ఎథిక్, లోక్ తంత్ర కీ స్వర్ పేరుతో ఆంగ్లం, హిందీల్లో ముద్రించిన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రసంగాల సంకలన పుస్తకాలను న్యూఢిల్లీలో ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణలో ఉపరాష్ట్రపతి పాల్గొన్నారు.

### ఏథిక్స్ ఆఫ్ గవర్నెన్స్

ముడో IAS అధికారి మోహనకందా రచించిన ఏథిక్స్ ఇన్ గవర్నెన్స్ రిజల్యూషన్ ఆఫ్ డైలమాస్ పుస్తకాన్ని వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. సివిల్ సర్వీస్‌ల్లోకి వచ్చే యువతకు ఈ పుస్తకం దిశా నిర్దేశం చేస్తుందన్నారు.

## డిసెంబరు - 2018

### చెంజింగ్ ఇండియా పుస్తకం

చెంజింగ్ ఇండియా పుస్తకాన్ని మాజీ ప్రధానమంత్రి డా//.మన్మోహన్ సింగ్ న్యూఢిల్లీలో ఆవిష్కారించారు. భారత దేశంలో జరుగుతున్న ఆర్థిక పరిణామాలపై ఈ పుస్తకాన్ని రాశారు.

### 32వ జాతీయ పుస్తక ప్రదర్శన

హైదరాబాద్‌లో 32వ జాతీయ పుస్తక ప్రదర్శనను ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు 2018 డిసెంబరు 15న ప్రారంభించారు. ఈ సందర్భంగా కపిలవాయి లింగమూర్తి ఆత్మకథ సాలగ్రామం పుస్తకాన్ని ఆవిష్కరించారు. 30 కెజీల బరువు 4,040 పేజీలు ఉన్న దివ్య వేదవాణి గ్రంథాన్ని ఈ పుస్తక ప్రదర్శనలో ఉంచారు.

### టైమ్ లెస్ లక్ష్మణ్ పుస్తకా విష్కరణ

ప్రముఖ దివంగత వ్యంగ్య చిత్రకారుడు కామన్ మ్యాన్ సృష్టి కర్త ఆర్కే లక్ష్మణ్ జీవితంపై రాసిన టైమ్ లెస్ లక్ష్మణ్ పుస్తకాన్ని ప్రధాని మోదీ ముంబైలో ఆవిష్కరించారు. సామాన్య, సాంఘిక శాస్త్రాలు బోధనకు లక్ష్మణ్ కార్టూన్లే సులభైన మార్గమని అన్నారు.

## నవంబరు -2018

### మేకింగ్ ఆఫ్ న్యూ ఇండియా

మేకింగ్ ఆఫ్ న్యూ ఇండియా ట్రాన్స్ ఫార్మేషన్ అండర్ మోదీ గవర్నమెంట్ పుస్తకంను న్యూఢిల్లీలో ఆవిష్కరించారు ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ ఈ పుస్తకం తొలి ప్రతిని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు అందజేశారు. ఈ పుస్తకాన్ని బిబేక్ దేబ్రాయ్, కిషోర్‌దేశాయ్, గంగూలీలు రచించారు.

### నవ్యాంధ్రతో నా నడక పుస్తకావిష్కరణ

ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు రచించిన నవ్యాంధ్రతో నా నడక పుస్తకం నా అమరావతిలో ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం ఎదురైన సమస్యలు వాటి పరిష్కారానికి అవలంబించిన విధానాలు ఈ పుస్తకంలో ఉన్నవి.

### ఆక్స్‌ఫర్డ్ వార్షిక పదంగా టాక్సిక్

ఆక్స్‌ఫర్డ్ ఆఫ్ ది ఇయర్ - 2018 గా టాక్సిక్ ఎంపికయింది. వివిధ సందర్భాల్లో సంఘటనల్లో గత ఏడాది కాలంగా ప్రజలు ఈ పదాన్ని విస్తృతంగా వాడుతున్నట్లు సంస్థ పేర్కొంది. వాస్తవంగా విషపూరిత పదార్థాలను సూచించడానికి ఉపయోగించే ఈ పదాన్ని వాస్తవ వినియోగ పరిధిని దాటి కార్యాలయాలు, పాఠశాలలు, సంస్కృతులు, మానవ సంబంధాలు ఇలా దేన్ని వివరించడానికైనా ఇదే పదాన్ని వాడుతున్నట్లు వెల్లడించింది. టాక్సిక్ మాస్క్యులినిటీ అనే పదాన్ని మీటూ ఉద్యమం వెలుగులోకి తెచ్చిందని గుర్తు చేసింది.

### ద ట్రూ స్టోరీ పుస్తకావిష్కరణ

కేంద్ర మాజీ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ అలోక్ శుక్లా రచించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్స్ ద ట్రూ స్టోరీ పుస్తకాన్ని ఆవిష్కరించారు. EVMల ద్వారా హ్యాక్ చేయడం, ఫలితాలు మార్చడం అసాధ్యం అని చెప్పారు.

### సుపరిపాలనపై పుస్తకా విష్కరణ

జ్వాల నరసింహారావు రచించిన ఇదీ సుపరిపాలన పుస్తకం ప్రెస్ అకాడమీ చైర్మన్ తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ఈ పుస్తకాన్ని రచించారు.

### బ్రీఫ్ ఆన్సర్స్ టు దబిగ్ క్వశ్చన్స్

దివంగత సైద్ధాంతిక భౌతిక శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ మరణానికి కొద్ది రోజుల ముందు రాసిన వ్యాసాలను బ్రీఫ్ ఆన్సర్స్ టు దబిగ్ క్వశ్చన్స్ పేరుతో పుస్తకం రూపంలో ప్రచురిస్తున్నారు. ఈ వ్యాసాల్లో ఆయన అసామన్య మానవుల అంశాన్ని ప్రస్తావించారు.

### భారత్‌లో మహిళల క్రికెట్‌పై పుస్తకం

భారత్‌లో మహిళల క్రికెట్ ప్రస్థానంపై ది ఫైర్ బర్న్స్ బ్లూ : ఏ హిస్టరీ ఆఫ్ ఉమెన్స్ క్రికెట్ ఇన్ ఇండియా శీర్షికన ఓ పుస్తకం రానుంది. స్పోర్ట్స్ జర్నలిస్టులు కారుణ్య కేశవ్, సిద్ధాంత పట్నాయక్ రచించిన ఈ పుస్తకం మార్కెట్‌లోకి వస్తుంది. 1970 సం|| నుండి క్రికెట్ చరిత్రను దీనిలో రాసారు.

## అక్టోబరు - 2018

### షేడ్స్ ఆఫ్ ట్రూత్ పుస్తకం ఆవిష్కరణ

కాంగ్రెస్ నేత కేంద్రమాజీమంత్రి కపిల్‌సిబాల్ రాసిన షేడ్స్ ఆఫ్ ట్రూత్ - ఏజెర్నీ డిరైల్డ్ పుస్తకాన్ని మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ న్యూఢిల్లీలో ఆవిష్కరించారు.

### ప్రైవసీ యాజ్ సీక్రసీ పుస్తకావిష్కరణ

కేంద్ర సమాచార కమీషనర్ మాడభూషి శ్రీధర్ ఆచార్యులు రచించిన 'ప్రైవసీ యాజ్ సీక్రసీ' పుస్తకంను న్యూఢిల్లీలో ఉపేంద్ర బక్షి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోప్యత పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాచార హక్కు చట్టం కింద దాఖలైన పిటీషన్లకు సమాధానం ఇవ్వకుండా తిరస్కరించేందుకు వీల్లేదని చెప్పారు.

### బిల్డింగ్ ఏ లెగసీ పుస్తకం ఆవిష్కరణ

ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ అనుమోలు రామకృష్ణ బయోగ్రఫీ 'బిల్డింగ్ ఏ లెగసీ' పుస్తకాన్ని ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు చెన్నైలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక రచయితలు వి.పట్టాభిరామ్, ఆర్.మోహన్‌లను వెంకయ్య అభినందించారు. రామకృష్ణకు మరణానంతరం పద్మభూషణ్ పురస్కారం లభించింది.

### ఫర్డ్ నిఘంటువులో 1400 కొత్త పదాలు

ఇడియోక్రసీ, నథింగ్ బర్గర్ ఫ్యామ్ లాంటి 1400 కొత్త పదాలు ఆక్స్‌ఫర్డ్ ఆంగ్ల నిఘంటువులో చేరాయి. మూర్ఖులు పాలించే లేదా మూర్ఖులతో కూడిన సమాజాన్ని అభివర్ణించేందుకు ఇటీవల కాలంలో ఇడియోక్రసీ పదాన్ని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ప్రాధాన్యం, విలువలేని వ్యక్తులు, వస్తువులను గురించి వివరించేటప్పుడు నథింగ్ బర్గర్ పదాన్ని ప్రస్తావిస్తున్నారు.

## సెప్టెంబరు - 2018

### ద్యుతీ చంద్ జీవిత చరిత్రపై పుస్తకం

భారత స్ప్రింటర్ ద్యుతీ చంద్ జీవిత చరిత్ర త్వరలో పుస్తక రూపంలో రానుంది. ఈమేరకు ఒడిషాకి చెందిన ద్యుతీ ఆత్మకథను రాస్తున్నట్లు సందీప్ మిశ్రా తెలిపారు.

### కపిల్ సిబల్ షేడ్స్ ఆఫ్ ట్రూత్

కేంద్ర మాజీ మంత్రి కపిల్ సిబాల్ రాసిన షేడ్స్ ఆఫ్ ట్రూత్ పుస్తకాన్ని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆవిష్కరించారు. ఈయన కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు.

## ఎగ్జామ్ వారియర్స్ పుస్తకావిష్కరణ

విద్యార్థులు పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రధాని నరేంద్ర మోదీ రచించిన ఎగ్జామ్ వారియర్స్ తెలుగు అనువాద పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్యకు అందజేశారు.

## ఎ ఇయర్ ఇన్ ఆఫీస్ పుస్తకాన్ని ఆవిష్కరించిన మోదీ

ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు రచించిన "మూవింగ్ ఆన్, మూవింగ్ ఫార్వర్డ్ : ఏ ఇయర్ ఇన్ ఆఫీస్" అనే పుస్తకాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీలో ఆవిష్కరించారు. ఉపరాష్ట్రపతిగా, రాజ్యసభ ఛైర్మన్‌గా ఏడాది కాలంలో తన అనుభవాలు చేపట్టిన కార్యక్రమాలతో వెంకయ్యనాయుడు ఈ పుస్తకాన్ని రచించారు.

# ఆగస్టు - 2018

## లక్ష్మణ్ జీవిత చరిత్ర

281 అండ్ బియాండ్ పేరుతో హైదరాబాదీ క్రికెటర్ VVS లక్ష్మణ్ జీవిత చరిత్ర పుస్తక రూపంలో రానుంది. ఈ పుస్తకాన్ని 2018 నవంబరు 20వ తేదీన మార్కెట్‌లోకి విడుదల చేయనున్నట్లు వెస్ట్‌లాండ్ పబ్లికేషన్స్ తెలిపింది.

## నో స్పిన్ పేరుతో వార్న్ జీవిత చరిత్ర

నో స్పిన్ పేరుతో ఆస్ట్రేలియా క్రికెటర్ షేన్ వార్న్ జీవిత చరిత్ర పుస్తక రూపంలో రానుంది. ఈ పుస్తకాన్ని బ్రిటన్‌కు చెందిన "ఎబ్యురీ ప్రెస్" ప్రచురించనుంది. నో స్పిన్ పుస్తకంలో వార్న్ తన అత్యుత్తమ క్రీడా జీవితం గురించి ఉంటుంది.

## గిరిజనుల మాతృభాషలోనే పుస్తకాలు

తెలంగాణలో గిరిజనులు, ఆదివాసీ తెగల విద్యార్థులకు వారి మాతృభాషలోనే బోధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకాలను గిరిజన మంత్రి హైదరాబాద్‌లో ఆవిష్కరించారు.

## టెన్ ఐడియాలజీస్ పుస్తకావిష్కరణ

సీనియర్ కాంగ్రెస్ నేత ఎస్.జైపాల్ రెడ్డి రాసిన మొదటి పుస్తకం "టెన్ ఐడియాలజీస్" ది గ్రేట్ అసిమెట్రీ బిట్వీన్ అగ్రేరియనిజం అండ్ ఇండస్ట్రియలిజంను మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ న్యూఢిల్లీలో ఆవిష్కరించారు. 15 అధ్యాయాలున్న ఈ పుస్తకంలో ప్రజాస్వామ్యం, సామ్యవాదం, స్త్రీవాదం, పెట్టుబడిదారీ విధానం, ప్రపంచీకరణ వంటి విధానాలు ఉన్నాయి.

# జులై - 2018

## ద ఇంగ్లీష్ పేషంట్‌కు గోల్డెన్ బుకర్ ప్రైజ్

శ్రీలంక మూలాలు కలిగిన కెనడా రచయిత, సాంస్కృతిక దిగ్గజం మైకేల్ అందాజీ రచన ద ఇంగ్లీష్ పేషంట్‌కు గోల్డెన్ మ్యాన్ బుకర్ ప్రైజ్ గెలుచుకుంది. ఇది గత యాభై ఏళ్లలో బుకర్ ప్రైజ్ సాధించిన పుస్తకాల్లో అత్యుత్తమమైనదిగా ఎంపికయినది.

## లక్నోలో 60,000 కోట్ల ప్రాజెక్టులో ప్రారంభం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్నోలో 60,000 కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుల వలన 2.1 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు.

## క్లీన్ యమున

జాతీయ గ్రీన్ ట్రైబ్యునల్ కమిటీ క్లీన్ యమున ప్రాజెక్టును చేపట్టాలని ప్రకటించింది. 2018 డిసెంబరు 31వ తేదీ నాటికి క్లీన్ యమున పూర్తి చేయాలని నిర్ణయించారు.

# జూన్-2018

## ద బర్త్ ఆఫ్ సత్యాగ్రహ పుస్తకావిష్కరణ

ద బర్త్ ఆఫ్ సత్యాగ్రహ అనే కాఫీ టేబుల్ పుస్తకాన్ని దక్షిణాఫ్రికాలోని పీటర్ మారిట్జ్ బర్గ్‌లో భారత విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ ఆవిష్కరించారు. దక్షిణాఫ్రికాలో గాంధీజీని రైల్లో నుంచి తోసేసిన సంఘటనకు 125 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు.

# మే-2018

## ఢిల్లీలో మై జర్నీ ఫ్రమ్ మార్క్సిజం పుస్తకం ఆవిష్కరణ

ఢిల్లీలో మై జర్నీ ఫ్రమ్ మార్క్సిజం పుస్తకాన్ని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆవిష్కరించారు. ఈ పుస్తక రచయిత, ఆర్థిక వేత్త సి.హెచ్.హనుమంతరావు.

Download Telugu Daily PDF from: http://www.freejobalert.com/dailypdftelugu

**స్వచ్ఛ ఉద్యమ పుస్తకంపై పాక్ బాలిక చిత్రం**
బీహార్‌లో స్వచ్ఛ ఉద్యమ ప్రచారానికి సంబంధించి రూపొందించిన ఓ పుస్తకంపై పాకిస్తాన్ బాలిక చిత్రం ఉండటం తీవ్ర వివాదాస్పదమైంది. అందులో ఆమె నవ్వుతూ పాక్ జెండాను చిత్రిస్తున్నట్లుగా ఉంది.

## మార్చి-2018

**India - 2018 పుస్తకం ప్రారంభించిన స్మృతి ఇరానీ**
కేంద్ర సమాచారశాఖ మంత్రి స్మృతి ఇరాని ఇండియా - 2018 (ఇంగ్లీషు), (హిందీ) బాషలలో భారత పబ్లికేషన్ డివిజన్ పుస్తకాలను ప్రారంభించారు. ఈ పుస్తకాలు ముద్రణ మరియు ఆన్ లైన్ లో అందుబాటులో ఉంటాయి.

**కేసీఆర్ ప్రగతి ప్రాంగణం**
RTC ఉద్యోగి బొట్ల మహర్షి రచించిన కేసీఆర్ ప్రగతి ప్రాంగణం పుస్తకాన్ని ఢిల్లీలోని జవాహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో ఆవిష్కరించారు.

# పుస్తకాలు

## ఫిబ్రవరి - 2019

**1) న్యాయం, చట్టం, మానవతా విలువలు అనే పుస్తకం రచయిత ఎవరు?**
(A) R.రామన్
(B) B.విష్ణువర్ధనరావు
(C) R.వెంకటరావు
(D) ఏదీకాదు
Ans:C

**2) ఈక్రంది ఏ సంస్థ లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుంది?**
(A) ఆర్ట్ ఆఫ్ లివింగ్
(B) అక్షయపాత్ర
(C) సుందరనంద
(D) ఏదీకాదు
Ans:A

**3) మ్యాన్ గ్రూప్ ఏ ప్రైజ్‌కు తన స్పాన్సర్‌షిప్‌ను విరమించుకుంది?**
(A) మ్యాన్ బుకర్
(B) గోల్డెన్ గ్లోబ్
(C) యుద్ధవీర్
(D) ఏదీకాదు
Ans:A

## జనవరి - 2019

**1) ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ సంస్థ 2018 సంవత్సరానికి ఏపదంను హిందీపదంగా గుర్తించింది ?**
(A) నారీశక్తి
(B) మీనాక్షిశక్తి
(C) మధురశక్తి
(D) బెల్లంశక్తి
Ans:A

2) ది రిపబ్లిక్ ఎథిక్, లోక్ తంత్ర్ కీ స్వర్ పుస్తకాన్ని ఎక్కడ ఆవిష్కరించారు ?
(A) న్యూఢిల్లీ
(B) ముంబాయి
(C) హైదరాబాద్
(D) మిజోరాం
Ans:- A

3) ఏథిక్స్ ఇన్ గవర్నెన్సు రిజల్యూషన్ ఆఫ్ డైలమాస్ పుస్తక రచయిత ఎవరు ?
(A) మోహనస్కందా
(B) రచీనాటాండస్
(C) Y.V.రెడ్డి
(D) చలమేశ్వర్
Ans:- A

## డిసెంబరు - 2018

1) చెంజింగ్ ఇండియా పుస్తకం ఎవరు ఆవిష్కారించారు ?
(A) నరేంద్రమోదీ
(B) దేవగౌడ్
(C) రాహుల్ గాంధీ
(D) మన్మోహన్ సింగ్
Ans: D

2) 32వ జాతీయ పుస్తక ప్రదర్శన ఎక్కడ జరిగింది ?
(A) విజయవాడ
(B) హైదరాబాద్
(C) సికింద్రాబాద్
(D) గుంటూరు
Ans: B

3) టైమ్ లెస్ లక్ష్మణ్ పుస్తకాన్ని ఎవరు ఆవిష్కరించారు ?
(A) ప్రధాని మోదీ
(B) రాష్ట్రపతి కోవింద్
(C) స్పీకర్ మహాజన్
(D) ఏదికాదు
Ans: A

## నవంబరు - 2018

1) మేకింగ్ ఆఫ్ న్యూ ఇండియా పుస్తకాన్ని ఎక్కడ ఆవిష్కారించారు?
(A) న్యూఢిల్లీ
(B) ముంబాయి
(C) చెన్నై
(D) కటక్
Ans: A

2) నవ్యాంధ్రతో నా నడక పుస్తక రచయిత ఎవరు ?
(A) ఐవైఆర్ కృష్ణారావు
(B) సమీర్‌శర్మ
(C) విఠల్‌రావు
(D) శర్మ
Ans: A

3) ఆక్స్‌ఫర్డ్ వార్షిక పదంగా దేనికి గుర్తించింది ?
(A) టాక్సిక్
(B) టెలిరా
(C) ఫెరారీగో
(D) ఏదికాదు
Ans:A

4) ద ట్రూ స్టోరీ పుస్తకాన్ని ఎవరు ఆవిష్కరించారు?
(A) అలోక్ శుక్లా
(B) రావంత్
(C) బిస్వాల్
(D) ఏదీకాదు
Ans:A

5) తెలంగాణలో సుపరిపాలనపై పుస్తకాన్ని ఎవరు అవిష్కరించారు ?
(A) జ్వాలనరసింహారావు
(B) దత్తురావు
(C) కృష్ణారావు
(D) పై అందరు
Ans: A

6) బ్రీఫ్ ఆన్సర్స్ టు దబిగ్ క్వశ్చన్స్ రాసినది ఎవరు ?
(A) హర్వేకింగ్
(B) విలాల్‌ఖర్
(C) స్టీఫెన్ హాకింగ్
(D) హర్వే
Ans: C

7) భారత్‌లో మహిళలపై ఏ క్రీడా పుస్తకం రానుంది?
(A) కబడ్డీ
(B) క్రికెట్
(C) ఫుట్‌బాల్
(D) ఏదీకాదు
Ans:B

8) బయోగ్రఫీ ఆఫ్ ఏఆర్ రెహమాన్ ఎక్కడ పుస్తకావిష్కరణ చేశారు ?
(A) ఢిల్లీ
(B) ముంబై
(C) కలకత్తా
(D) చెన్నై
Ans:B

## అక్టోబరు - 2018

01)షేడ్స్ ఆఫ్ ట్రూత్ పుస్తకం రచించినది ఎవరు ?
(A) మన్మోహన్‌సింగ్
(B) కపిల్‌సిబాల్
(C) ఆంటోని
(D) దమయంతి
Ans:B

02) ప్రైవసీ యాజ్ సీక్రసీ పుస్తక రచయిత ఎవరు?
(A) మాడభూషి శ్రీధర్
(B) కరుణాకర్
(C) స్వామినాథం
(D) రవిశంకర్
Ans:A

03) అనుమోలురామకృష్ణ బయోగ్రఫీ 'బిల్డింగ్ ఏ లెగసీ' పుస్తకాన్ని ఎవరు ఆవిష్కరించారు?
(A) వెంకయ్యనాయుడు
(B) రామ్‌నాథ్ కోవింద్
(C) సుష్మాస్వరాజ్
(D) ఏదీకాదు
Ans:A

4) ఆక్స్‌ఫర్డ్ నిఘంటువులో ఎన్ని కొత్త పదాలు చేరాయి?
(A) 1500
(B) 400
(C) 1400
(D) 600
Ans:C

## సెప్టెంబరు - 2018

1) ద్యుతీ చంద్ జీవిత చరిత్రపై పుస్తకం రాస్తున్న రచయిత పేరు?
(A) సందీప్ మిశ్రా
(B) విక్రమ్ సింగ్
(C) రామ్‌మిశ్రా
(D) ఏదీకాదు
Ans:A

2) షేడ్స్ ఆఫ్ ట్రూత్ పుస్తక రచయిత ఎవరు?
(A) సిద్ధూ
(B) కపిల్ సిబాల్
(C) పాండ్యస్
(D) ఏదీకాదు
Ans:B

3) విద్యార్థులు పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రధాని  నరేంద్ర మోదీ రచించిన పుస్తకం పేరు?
(A) తెలుగు రైటర్స్
(B) ఎగ్జామ్ టార్గెట్
(C) ఎగ్జామ్ వారియర్స్
(D) ఎగ్జామ్ అనువాదం
Ans:C

4) మూవింగ్ ఆన్, మూవింగ్ ఫార్వర్డ్ : ఎ ఇయర్ ఇన్ ఆఫీస్ అనే పుస్తకాన్ని ఎవరు ఆవిష్కరించారు?
(A) నరేంద్ర మోదీ
(B) వెంకయ్యనాయుడు
(C) రామ్‌నాథ్ కోవింద్
(D) ఏదీకాదు
Ans:A

## ఆగస్టు - 2018

1) 281 అండ్ బియాండ్ పేరుతో ఎవరి జీవిత చరిత్ర 2018 నవంబరు 20వ తేదీన విడుదల కానుంది?
(A) VVS లక్ష్మణ్
(B) గవాస్కర్
(C) హర్భజన్‌సింగ్
(D) ఏదీకాదు
Ans:A

2) నో స్పిన్‌లో ఎవరి జీవిత చరిత్ర ఉంది?
(A) షేన్ వార్న్
(B) కోహ్లీ
(C) టెండుల్కర్
(D) కపిల్‌దేవ్
Ans:A

3) ఏ రాష్ట్రంలో గిరిజనుల మాతృభాషలోనే పుస్తకాలు పంపిణీ చేస్తున్నారు?
(A) తమిళనాడు
(B) కేరళ
(C) మహారాష్ట్ర
(D) తెలంగాణ
Ans:D

4) టెన్ ఐడియాలజీస్ పుస్తక రచయిత ఎవరు?
(A) రఘునాధ్ రెడ్డి
(B) రమణారెడ్డి
(C) జైపాల్ రెడ్డి
(D) విన్నారెడ్డి
Ans:C

## జులై - 2018

1) గోల్డెన్ మ్యాన్ బుకర్ ప్రైజ్ ఏ నవలకు లభించింది?
(A) ద ఎంపైర్ గోల్డ్
(B) ద ఇంగ్లీష్ పేషంట్
(C) మ్యారీ గోల్డ్
(D) ఏదీకాదు
Ans:B

2) ఇంగ్లీష్, అంతర్జాతీయ భాషలు పుస్తకావిష్కరణ ఎవరు చేశారు?
(A) శాంతా సిన్హా
(B) అరుణారాయ్
(C) కృష్ణ
(D) మహేంద్ర
Ans:A

## జూన్-2018

ద బర్త్ ఆఫ్ సత్యాగ్రహ పుస్తకావిష్కరణ ఏ దేశంలో జరిగింది?
(A) కెనడా
(B) బ్రిటన్
(C) దక్షిణాఫ్రికా
(D) కెన్యా
Ans:C

## మే-2018

మై జర్నీ ఫ్రమ్ మార్క్సిజం పుస్తకాన్ని ఎక్కడ ఆవిష్కరించారు?
(A) ముంబాయి
(B) చెన్నై
(C) ఢిల్లీ
(D) బెంగుళూరు
Ans:- C

ఏ రాష్ట్ర స్వచ్ఛ ఉద్యమ పుస్తకంపై పాక్ బాలిక చిత్రం ఉంది?
(A) బీహార్
(B) ఉత్తర ప్రదేశ్
(C) పశ్చిమ బెంగాల్
(D) ఒరిస్సా
Ans:- A

## మార్చి-2018

కేంద్రమంత్రి సమాచారశాఖా మంత్రి ప్రారంభించిన పుస్తకం పేరు ఏమిటి ?
(A) ఇండియా - 2016
(B) ఇండియా - 2015
(C) ఇండియా - 2018
(D) ఏదికాదు
Ans:- C

కేసిఆర్ ప్రగతి ప్రాంగణం పుస్తకాన్ని ఎక్కడ ఆవిష్కరించారు ?
(A) ముంబాయి
(B) చెన్నై
(C) ఢిల్లీ
(D) పనాజీ
Ans:- C